నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 | సంచిక: 40 | గురువారం, 09 జూలై 2026 | పేజీలు - | వెల : 3/-







## హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది : పవన్ కల్యాణ్

కొద్ది రోజుల క్రితం హనుమకొండలో నిరంజన్ ఇంటికి వెళ్లి కలిసిన ఆ క్షణాలు ఇంకా నా మదిలో సజీవంగానే ఉన్నాయి. తీవ్రమైన అనారోగ్యంతో పోరాడుతూనే నా కోసం ఎదురుచూసిన ఆ చిన్నారి... నన్ను చూడగానే అతని ముఖంపై విరిసిన ఆ చిరునవ్వు... ఇవన్నీ ఎప్పటికీ మరువలేని జ్ఞాపకాలుగా నిలిచిపోతాయి. అతని శరీరం వ్యాధితో పోరాడినా, అతని మనసు మాత్రం అపారమైన ధైర్యంతో నిలిచింది. అంతటి బాధను అనుభవిస్తూ కూడా జీవితం పట్ల అతను చూపిన ఆశ, ఆత్మవిశ్వాసం ఎంతో విలువైనవి. అలాంటి ధైర్యవంతుడైన చిన్నారి ఇంత త్వరగా మనల్ని విడిచి వెళ్లిపోవడం ఎంతో బాధాకరం. నిరంజన్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీరని దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు వారికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను. ప్రియమైన నిరంజన్... నువ్వు చూపించిన చిరునవ్వు, ధైర్యం, నువ్వు పంచిన ప్రేమ నా హృదయంలో ఎప్పటికీ నిలిచిపోతాయి. నీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని సోషల్ మీడియా వేదికగా పవన్ కల్యాణ్ తెలిపారు..

### పవన్‌కల్యాణ్ అభిమాని నిరంజన్ కుటుంబానికి సోనూసూద్ పరామర్శ

పవన్ కల్యాణ్ వీరాభిమాని నిరంజన్ మృతి విషయం తెలుసుకున్న సోనూసూద్ అతడి కుటుంబ సభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడి పరామర్శించారు. నిరంజన్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే వచ్చి కలుస్తానని వారికి ధైర్యం చెప్పారు..

# జూనియర్ గబ్బర్ సింగ్ కన్నుమూత



### జన్యుపరమైన వ్యాధితో మంచానికే పరిమితమైన నిరంజన్

- నెల క్రితమే తన అభిమానిని కలిసిన పవర్ స్టార్
- వైద్య ఖర్చులకు కొంత మొత్తం ఇచ్చిన డిప్యూటీ సీఎం
- త్వరగా కోలుకుంటావని, ఇద్దరం కలసి ఓజి మూవీ చూద్దామని భరోసా
- నేటి తెల్లవారుజామున ఆరోగ్యం విషమించి హైదరాబాద్ హాస్పిటల్లో మృతి
- నిరంజన్ మృతి పట్ల పవన్ కల్యాన్ ఆవేదన

**వాస్తవ తెలంగాణ ఉమ్మడి వరంగల్:** ఒక అభిమానిని కలవడానికి స్టార్ హీరోగా కాదు.. ఆప్తుడిలా అతడి ఇంటి గుమ్మం దాటారు పవన్ కళ్యాణ్. మంచానికే పరిమితమైన ఆ బాలుడి చేతిని పట్టుకుని ధైర్యం చెప్పారు. "మనిద్దరం కలిసి OG చూద్దాం.. OG 2 వస్తే నువ్వే నా స్పెషల్ గెస్ట్" అని ప్రేమగా మాటిచ్చారు. కానీ ఆ కల నిజమయ్యేలోపే.. ఆ అభిమాని ఈ లోకాన్ని విడిచిపెట్టాడు. హనుమకొండ హనుమాన్ నగర్‌కు చెందిన 17 ఏళ్ల పొనుగంటి నిరంజన్ గత కొంతకాలంగా అరుదైన న్యూరోమస్క్యులర్ జన్యు వ్యాధితో పోరాడుతున్నాడు. చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చేరిన అతడి ఆరోగ్యం రోజురోజుకూ క్షీణించింది. వైద్యుల ప్రయత్నాలు ఫలించక బుధవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచాడు. ఈ వార్తతో కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. నిరంజన్‌కు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే ప్రాణం. పవన్ పాటలు, డైలాగ్‌లతో చేసిన అతడి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆ విషయం పవన్ దృష్టికి చేరింది. వెంటనే జూన్ 17న స్వయంగా అతడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కొద్దిసేపు అతడి పక్కనే కూర్చుని మాట్లాడారు. ప్రేమగా హత్తుకుని ధైర్యం చెప్పారు. "అందరూ నన్ను 'చోటా గబ్బర్ సింగ్' అని పిలుస్తారు" అని నిరంజన్ చెప్పినప్పుడు పవన్ కూడా చిరునవ్వుతో ఆనందం వ్యక్తం చేశారు. వెళ్లే ముందు బహుమతులు, తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందిస్తూ త్వరలో మళ్లీ కలుద్దామని చెప్పారు. కొంత ఆర్థిక సాయం కూడా చేశారు. తనకు కుక్కపిల్లను పెంచుకోవాలని ఉందని నిరంజన్ చెప్పగా.. ఆరోజే కుక్క పిల్లను అందించారు. అయితే ఆ ఆప్యాయ భేటీ జ్ఞాపకంగా మిగిలిపోగా.. కొన్ని రోజులకే నిరంజన్ మృతి చెందడం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. ఒక అభిమాని చివరి కోరికను నెరవేర్చాలని కోరుకున్న హీరో.. ఇప్పుడు అదే అభిమానిని కోల్పోవాల్సి రావడం అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేస్తోంది.

# ధరణి,భూభారతిలో అక్రమాలు

- వాటి నుంచి డైవర్షన్ కోసమే కన్నేపల్లి పంపుల డ్రామా
- కాళేశ్వరంపై బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆడుతున్న డ్రామేశ్వరం
- విరుచుకుపడ్డ బీజేపీ స్టేట్ చీఫ్ రామచంద్రబాబు



**హైదరాబాద్ వాస్తవ తెలంగాణ** ధరణితో పాటు భూభారతిలోనూ అవకతవకలు జరిగాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. ధరణితో పాటు భూభారతిపైనా సిట్ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఇవాళ బీజేపీ స్టేట్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ధరణి, భూభారతి అవకతవకలు బయటపడుతున్నాయనే కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కన్నెపల్లి అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇది కాళేశ్వరం, కూలేశ్వరం కాదు ఈ రెండు పార్టీలు కలిసి చేస్తున్న డ్రామేశ్వరం అని ఎద్దేవా చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసమే కాళేశ్వరం అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారన్నారు. ఎన్డీఎస్ఏ రిపోర్టే బీజేపీ విధానం అన్నారు. ఇకనైనా రాజకీయాలు పక్కన పెట్టి అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు. రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దన్నారు.

### బీజేపీ కృషితోనే తాటిచర్ల-2 గని:

కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే తాటిచర్ల 2 బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందని చెప్పారు. సింగరేణి విషయంలో ఎప్పుడైనా బీజేపీ ప్రభుత్వాలే కాపాడాయి తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏమి చేయలేదన్నారు. ఈ బ్లాక్ ద్వారా సంస్థకు రూ.64 వేల కోట్ల ఆదాయంతో పాటు 1200 అదనపు ఉద్యోగాలు రాబోతున్నాయన్నారు. తాటిచర్ల 2 తమ ప్రయత్నం చెప్పుకుంటున్న కాంగ్రెస్ చెప్పుకుంటోందని ఇదే నిజం అయితే మన్ మోహన్ సింగ్ హాయంలో ఎందుకు రాలేదన్నారు. ఈ గని రావడం వెనుక కేంద్రప్రభుత్వం, కిషన్ రెడ్డి కృషి ఉందన్నారు. తాటిచర్ల గనిని కేటాయించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కిషన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# మరమ్మతులకు వెళ్తే... మొత్తం కూలే ప్రమాదం




**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** ఎల్‌నినో పేరు చెప్పి కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టి, తెలంగాణ ప్రజలకు వాస్తవాలు వివరించాలని ముఖ్య మంత్రి ఎనుములు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులకు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సంబంధిత అధికారులు కాళేశ్వరంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సీఎం మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదన్నారు. ప్రాజెక్టును సరిదిద్దే ప్రయత్నంలో పొరపాట్లు జరిగితే ఎనలేని నష్టం వాటిల్లుతుందని హెచ్చరిం చారు. దీనిపై కనీస అవగా హన లేకుండా బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 'కేసీఆర్ చేసిన తప్పులకు తెలంగాణ ప్రజలకు శిక్ష పడకూడదు. రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులు గోదావరి పాలు కాకూడదు. మూడు బ్యారేజీలతో ఉపయోగముంటే... రాత్రింబవళ్లు అక్కడే ఉండి పూర్తి చేసేవాళ్లం. నిజంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసహనంగా ఉన్నాం...' అని సీఎం వివరణ ఇచ్చారు. కాళేశ్వరంపై చేసిన రూ.97 వేల కోట్ల అప్పులో ఇప్పటి వరకు 33,574.11 కోట్లు తిరిగి చెల్లించామని చెప్పారు. 30 నెలల్లో తమ ప్రభుత్వం 1.80 లక్ష?ల కోట్లు అప్పుచేయగా, రూ.2.08లక్ష?ల కోట్లను తిరిగి చెల్లించామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారి హయాంలో చేసిన రూ.8లక్ష?ల కోట్ల అప్పును వారసత్వంగా ప్రజా ప్రభుత్వానికి అప్పగించిందని గుర్తుచేశారు. అయినా వారు ప్రవేశపెట్టిన ఏ ఒక్క పథకాన్ని ఆపలేదన్నారు. షాదిముబారక్, కళ్యాణలక్ష్మి, రైతు భరోసాతో పాటు పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ మొదలగు కొత్త పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు రూ.38 వేల కోట్లతో ప్రతిపాదించిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కమీషన్ల కోసమే కేసీఆర్ రీ డిజైన్ చేసి రూ.81 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు.

# కేసీఆర్.. దార్శనికత

## తెలంగాణ ధనిక రాష్ట్రమే

- దివాలా తీసిందన్న వాళ్లకు ప్రపంచ బ్యాంక్ షాక్
- ఎగువ మధ్య స్థాయి రాష్ట్రంగా తెలంగాణ
- ప్రపంచ బ్యాంక్ నివేదికపై కేటీఆర్ హర్షం
- తెలంగాణ ప్రజలు బికారులు కాదు
- సిరిసంపదలతో తులతూగే తెలంగాణ తల్లి బిడ్డలు

'తెలంగాణ దివాలా తీసింది' అంటూ దిక్కుమాలిన ప్రచారాలు చేసేవాళ్లకు గట్టి కౌంటర్ పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచ బ్యాంకు' ఇచ్చిన తాజా నివేదికలో.. తెలంగాణ ఎగువ మధ్య స్థాయిని దాటిన రాష్ట్రం అంటూ పేర్కొనడంపై కేటీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే ఈ ఘనత సాధించిన టాప్5 అగ్ర రాష్ట్రాల్లో తెలంగాణ నిలవడం మనకందరికీ గర్వకారణమని ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పరోక్షంగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. వాస్తవ తెలంగాణ



### కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం..

ఉద్యమ దళపతి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలన వల్లే ఈ అద్భుతం సాధ్యమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పదేళ్ల కిందట వరకు దరిద్రం తాండవించిన ప్రాంతం కాస్తా.. నేడు ధనిక రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణ ప్రజలు బికారులు కాదని, సిరిసంపదలతో తులతూగే తెలంగాణ తల్లి బిడ్డలని వ్యాఖ్యానించారు. తమ చెమటను, నైపుణ్యాన్ని, మేధస్సును ధారపోసి తెలంగాణను శిథిలాల నుంచి శిఖరాలకు చేర్చిన ప్రతి పౌరుడికి ఈ సందర్భంగా సెల్యూట్ చేస్తున్నామని చెప్పారు.

### కేసీఆర్ హయాంలో ఆర్థిక వ్యవస్థ అద్వితీయం

"తెలంగాణ వస్తే ఏం పెరిగింది అని అడిగేవారు చూడాలి. ఇక్కడ జాతి సంపద పెరిగింది, జనం ఆదాయం అద్భుతంగా వృద్ధి చెందింది" అని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అద్వితీయంగా ముందుకు దూసుకెళ్లిందని కేవలం జాతీయ నివేదికలే కాదు, ఇప్పుడు ఏకంగా అంతర్జాతీయ సంస్థలే స్టాంప్ వేసి చెబుతున్నాయన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రతిదానికీ 'దివాలా.. దివాలా' అంటూ మైకుల ముందు అరిచే వాళ్ల నోళ్లు మూయించడానికి ప్రపంచ బ్యాంకు ఇచ్చిన ఈ తాజా నివేదికే ఒక పవర్ ఫుల్ సమాధానమని పేర్కొన్నారు.

# ప్రజల మనిషి మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి..



**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్...** మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఆయనను చిరస్థాయిగా నిలిపాయని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ,పట్లోళ్ల సుధాకర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,విట్టల్ రావు పాటిల్, జ్ఞానేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బాణాపురం రాజు,మహేష్ చౌహాన్,కౌన్సిలర్,ముంతాజ్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు,తాహెర్ అలీ,రమేష్ చౌహాన్,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఖేడ్ ధన్వంతరి వనం...ఫారెస్ట్ ఎకో పార్క్





**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్..** నారాయణఖేడ్ పట్టణ శివారులో వెంకటాపూర్ చౌరస్తా,జర్నలిస్ట్ కాలనీ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ధన్వంతరి వనం,అర్బన్ ఎకో ఫారెస్ట్ పార్క్ గురువారం మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఫారెస్ట్,వివిధ శాఖల అధికారుల చేతుల మీదుగా ప్రారంభానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణ మరియు నియోజకవర్గ ప్రజలకు అర్బన్ ఎకో ఫారెస్ట్ పార్క్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని చక్కని వాతావరణం ఆహ్లాదకరమైన పరిసరాలతో పాటు పార్కు చుట్టూ వాకింగ్ ట్రాక్, చిన్నపిల్లలు ఆడుకోవడానికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. నారాయణఖేడ్ పట్టణ ఎంట్రెన్స్ లో ఈ ఫారెస్ట్ ఎకో పార్క్ పర్యావరణ ప్రేమికులకు మకుట మణిహారంగా మారుతుందని ప్రారంభ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు.

# కరాటే లో గిన్నిస్ బుక్ ఆఫ్ ద రికార్డు సాధించిన కలీంను సన్మానించిన డాక్టర్ నర్ల సురేష్




వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ బొల్లారం / గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో భాగంగా గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కరాటే ప్రదర్శనలో మచ్చ బొల్లారం కు చెందిన మార్షల్ ఆర్ట్ అకాడమీ మాస్టర్ కలీం తన అద్భుతమైన ప్రతిభను కనపరిచారు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తనకు అవకాశం దక్కినందుకు మాస్టర్ కాలింగ్ సంతోషం వ్యక్తం చేశారు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ కలీం చిన్నప్పటినుండి ఎంతో పట్టుదలతో కరాటే నేర్చుకునే వాడని పట్టుదల ఉంటే మనం అనుకున్నది సాధించవచ్చు అని నిరూపించాడు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు సంపాదించి మచ్చ బొల్లారానికి వన్నెతెచ్చాడని అభినందిస్తూ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఉత్తమ ప్రతిభ కనపరిచిన పౌరులకు ప్రభుత్వం గుర్తించాలని సహాయ సహకారాలు అందజేయాలని డాక్టర్ నర్ల సురేష్ కోరారు ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి వెంకటేష్ రవి అంజిరెడ్డి కుమార్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి** బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులకు భూ భారతి చట్టంపై శిక్షణ మరియు అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..భూ రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ,మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి , అవగాహన కల్గి ఉండాలని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి వివరించారు. పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు,కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా , ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.మ్యాప్ లు ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని,ప్రాథమిక సమాచారం ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా సందర్శించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..రేవన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవిన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు. అలసత్వం చూపకుండా నిబద్ధత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.రెవిన్యూ సెక్షన్లపై పూర్తి పట్టుండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. రెవిన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు.గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటువంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు.చట్టాలను ఉపయోగించే సందర్బంలో రూల్స్ పాటించాలని, సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే



పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ట్రైనర్ భూమి సునీల్ భూ భారతి చట్టంలో గురించి వివరించారు.తహశీల్దార్లు, ఆర్ ఐ లు, సర్వేయర్లు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ ల్యాండ్ సర్వే ఎ,డి కిషన్ ఆర్డీవోలు రమాదేవి, రామకృష్ణ , బవయ్య, , ట్రైనీ ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , తహశీల్దార్లు, ఆర్ ఐ లు , సర్వేయర్లు,సంబంధిత అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రక ప్రదేశాల అభివృద్ధికి డీపీఆర్‌లు

## మెదక్‌ను టూరిజం సర్క్యూట్‌గా తీర్చిదిద్దుతాం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** జిల్లాలోని చారిత్రక, వారసత్వ ప్రదేశాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు (డీపీఆర్‌లు) రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకొని మెదక్‌ను పర్యాటకులకు ఆకర్షణీయమైన టూరిజం సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. కలెక్టరేట్‌లో రాష్ట్ర పర్యాటక, పురావస్తు శాఖలతో పాటు వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని చారిత్రక కట్టడాలు, పురావస్తు సంపద పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు.ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయ అభివృద్ధికి రాష్ట్ర పర్యాటక శాఖ మంజూరు చేసిన రూ.7 కోట్లతో కాటేజీల నిర్మాణం, టెంపుల్ మాస్టర్ ప్లాన్ రూపకల్పన, మౌలిక వసతుల కల్పన పనులను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. ఆలయ చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యానికి అనుగుణంగా



సమగ్ర అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.మెదక్ ఖిలా, పోచారం డ్యామ్, బారాకమాన్, గోల్ బంగ్లా తదితర పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, పరిరక్షణకు డీపీఆర్‌లు సిద్ధం చేసి అమలు చేయాలని తెలిపారు. పురావస్తు, పర్యాటక శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలోని వారసత్వ సంపదను కాపాడుతూ పర్యాటక రంగాన్ని బలోపేతం చేయాలని సూచించారు.మెదక్ ఖిలా అభివృద్ధికి రూ.57 లక్షలు, ఏడుపాయల ఆలయ కాటేజీల నిర్మాణానికి రూ.7 కోట్లు ఇప్పటికే మంజూరైన నేపథ్యంలో పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో మెదక్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ టూరిజం సర్క్యూట్‌గా తీర్చిదిద్దేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమేష్, తెలంగాణ టూరిజం ప్రతినిధి రామకృష్ణ, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఈఈ శ్రీశైలం, డీఎఫ్‌వో జోజి, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీపీఓ యాదయ్య, ఏడుపాయల ఆలయ ఈవో వీరేశం తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్-44పై ఫ్లైఓవర్లు నిర్మించాలి :ఆద్య హోటల్, దామరచెరువు జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**ఐదు నెలల్లో 45 ప్రమాదాలు.. 35 మంది మృతి.. ఇంకెంత మంది ప్రాణాలు కోల్పోతే స్పందిస్తారు? మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి.**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** జాతీయ రహదారి-44పై రామాయంపేట సమీపంలోని ఆద్య హోటల్ జంక్షన్, దామరచెరువు బైపాస్ వద్ద ఫ్లైఓవర్లు నిర్మించి వరుస రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రామాయంపేటలో మీడియాతో మాట్లాడినారు. గత ఐదు నెలల్లో ఈ రెండు ప్రాంతాల్లో సుమారు 45 రోడ్డు ప్రమాదాలు జరిగి 35 మంది మృతి చెందగా, వందలాది మంది గాయపడినట్లు తెలిపారు. రోడ్డు ఎత్తుగా ఉండటం, హైవేపై వాహనాల వేగం అధికంగా ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. స్థానికులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆద్య హోటల్ జంక్షన్, దామరచెరువు బైపాస్ వద్ద వెంటనే సాంకేతిక సర్వే నిర్వహించి ఫ్లైఓవర్ లేదా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, ఈ ప్రతిపాదనను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే స్థానిక ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో హైవే దిగ్బంధనం, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చౌదరి సుప్రభాత్రావు, పీఏసీసీఎస్ చైర్మన్ చంద్రం,రామాయంపేట మున్సిపల్ కౌన్సిలర్లు కొక్కు. ప్రవీణ్ చౌదరి, చరిత, మాధవి రమేష్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి, రేపు మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్ కుమార్,జుబేర్ అహ్మద్,మెదక్, హవెలిఘనపూర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,నాయకులు ఎస్‌కే అహ్మద్ అసలుద్దీన్, అల్లాడి వెంకటి, వినయ్ సాగర్, ఉమా మహేశ్వర్, నవీన్,విద్యాకర్, శ్రీనివాస్, వంశీ,సాయి,మాయ మల్లేశం,సాదిక్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు





**కూకట్ పల్లి జులై 8 (వాస్తవ తెలంగాణ )** కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని త్రినాథ్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ ఫిట్‌నెస్ అకాడమీ ప్రారంభించిన బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.వారు మాట్లాడుతూ, యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, స్వీయరక్షణ నైపుణ్యాలను పెంపొందించడంలో మార్షల్ ఆర్ట్స్ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి సమాజంలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా ఎంతో అవసరమని, అందుకు ఫిట్‌నెస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అకాడమీలో శిక్షణ పొందుతున్న చిన్నారులు, విద్యార్థులు ప్రదర్శించిన కరాటే, కిక్‌బాక్సింగ్ విన్యాసాలను వీక్షించిన రాజేశ్వరరావు వారి ప్రతిభను కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు, దేశానికి కీర్తి తీసుకురావాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.అకాడమీ వ్యవస్థాపకులు త్రినాథ్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, యువతను ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితానికి తీర్చిదిద్దే ఈ ప్రయత్నం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ శిక్షకులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాలుగోన్నారు.

# సదాశివపేటప్రభుత్వ ఆసుపత్రిలో కాంటాక్ట్.సానిటేషన్.పేషెంట్ కార్మికులకు నెలకు కనీసం వేతనంరూ 26,000ఇవ్వాలని సూపర్డెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది



**నదాశివపేట వాన్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ కార్మికులు సానిటేషన్ కార్మికులు అలాగే పేషెంట్ సేవా కార్మికులు ఎన్నో ఏళ్లుగా ఎట్టి చాకలి చేస్తున్నచేస్తున్న వారికి ప్రభుత్వం కేవలం కేవలం 11000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు ఈ చాలీచాలని జీతంతో కార్మికులు అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారు ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు డైరెక్షన్ ప్రకారంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ ఎక్కడ కూడా అమలుకు నోచుకోవడం లేదు. జీవ ప్రకారం కార్మికులకు వెంటనే రూ 26000 ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ నాయకులు షఫీ అహ్మద్ డిమాండ్ చేసారు మన హామీల అమలు రేపు జరగబోయే మహా ధర్నా కార్యక్రమాన్ని కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో ఎండి మోయిన్ అనిల్. సుజిత్ రెడ్డివెంకటట్. రేణుక మీనా.రాములమ్మ. జనార్ధన్ సుదర్శన్. తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు

# జగ్గారెడ్డి గారి 60వ జన్మదిన వేడుకలు అన్నదాన కార్యక్రమం



**సదాశివపేట వాస్తు తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బస్ స్టాండ్ జగ్గారెడ్డి సాబ్ జన్మదినాన్ని పురస్కరించుకొని 9వ వార్డు కౌన్సిలర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సదాశివపేట బస్ స్టాండ్ సమీపంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, నిరుపేదలు, స్థానిక ప్రజలకు అన్నదానం నిర్వహించి సేవా భావాన్ని చాటారు ఈ కార్యక్రమంలో పట్టణ వైస్ చైర్మన్ రేణుక చిరు, కౌన్సిలర్లు బిట్ల నికిత ప్రేమ్, నర్సిములు, కలీం ఖురేషి,లక్ష్మీ భరత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు గౌడ్, మఠం వీరన్న,శరత్, ఈశ్వర మందిర్ ఆలయ కమిటీ చైర్మన్ లడ్డు, కో-ఆప్షన్ సభ్యులు వాజిద్, అరుణ్ కుమార్ యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి సాబ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిద్ధంశెట్టి.సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి..





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** పాపన్నపేట మండలం పాత లింగయిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు , చీకోడ్ పీఏసీఎస్ చైర్మన్ సిద్ధంశెట్టి.దత్తు తండ్రి. సిద్ధంశెట్టి.సంగయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి బుధవారం పాత లింగాయిపల్లి గ్రామానికి చేరుకుని సంగయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దత్తు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని పేర్కొంటూ, ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.వీరి వెంట పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్తపల్లి జగన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పోలీస్ వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఆర్కెల్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ దుర్గయ్య, పాపన్నపేట పిఏసిఎస్ చైర్మన్ మల్లేశం, రామతీర్థం సర్పంచ్ సాయిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, నవీన్ గౌడ్, నాయకులు వెంకటేశం సెట్,బాబా గౌడ్,కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం బండి రమేష్



**కూకట్ పల్లి జులై 8 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల లో దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలకు టి.పి.సి.సి. వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు చేపట్టిన చారిత్రాత్మక పాదయాత్ర ద్వారా డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని అన్నారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం మరియు సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, మహానేత చూపిన బాటలోనే ప్రజాసేవ కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు, పాలుగోన్నారు.

# ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించిన వైయస్ఆర్ - డా. సత్యం శ్రీరంగం. “



**కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ )** డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష్యులు రాజేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో వైయస్ఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై వైయస్ఆర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం . అనంతరం స్థానిక నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ పేదవాడి ఇంట్లో ఆరోగ్యానికి భరోసా ఇచ్చిన ఆరోగ్యశ్రీ ప్రాణాపాయంలో ఉన్నవారికి ఆశాకిరణమైన 108 అంబులెన్స్ ఆకలితో అలమటించే కుటుంబాలకు అండగా నిలిచిన రూ.2 బియ్యం ఇవన్నీ ఒక నాయకుడి పాలన కాదు, ఒక తండ్రి ప్రేమకు నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, నిజమైన ‘ఇందిరమ్మ రాజ్యాన్ని’ పేదవాడి గడప వరకు చేర్చిన ఆయన పాలన మాకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల దేశాల్, ఎండీ మొయిజ్, సాధు ప్రతాప్ రెడ్డి, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, దెండి అరవింద్ రెడ్డి, స్వరూప గౌడ్, గూడెపు నాగరాజు, డివిజన్ మహిళా అధ్యక్ష్యురాలు మారుతీ, జహంగీర్, బండి సుధా, పవన్, జిబిన్, ఆదిత్య, అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం మాజీ కార్పొరేటర్



**కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ )**కూక పల్లి మునిసిపల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించరు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులు . 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై గతంలోనే శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ వివిధ శాఖల అధికారులతో చర్చించి, ప్రణాళికలు రూపొందించి రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచడం జరిగిందని అన్నారు. రోడ్డు విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, గోపాల్, జిల్లా గణేష్, ఇస్మాయిల్, షౌకత్ ఆలీ మున్నా, మల్లేష్, నాగేష్ గౌడ్, రవీందర్, ఖలీమ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ అగ్రి ఇన్నోవాషన్స్ చేర్మెన్ సయ్యద్ షఫీ కి యునైటెడ్ అమెరికన్ డాక్టరేట్



**కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి కి చెందిన ఆస్టర్ అగ్రి ఇన్నోవాషన్స్ బిచైర్మన్ ఒ ఫౌండర్: సయ్యద్ షఫీ కి డాక్టరేట్ గత 15 సంవత్సరాలుగా బయో ఫెర్టిలైజర్స్ మరియు ఆర్గానిక్ పెస్టిసైడ్స్ ఉత్పత్తులతో వ్యవసాయ రంగంలో నిరంతర సేవలందిస్తూ, రైతుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్న. నాణ్యమైన ఉత్పత్తులు, సాంకేతిక సలహాలు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందించడం ద్వారా వేలాది మంది రైతుల విశ్వాసాన్ని పొందరాని . ఈ సేవలకు గుర్తింపుగా యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ, న్యూజెర్సీ వారు డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం పాండిచ్చేరిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు అందరూ హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాయకుడు మరణించినా ప్రజల గుండెల్లో జీవించి ఉండటానికి నిలువెత్తు సాక్ష్యం వైయస్ఆర్ -: కరుమూరి వెంకట్ రెడ్డి





**కూకట్ పల్లి జులై 08 (వాస్తవ తెలంగాణ )** ప్రజల గుండెల్లో జీవించి ఉండటానికి నిలువెత్తు సాక్ష్యం వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వై ఎస్ ఆర్ సి పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కరుమూరి వెంకట్ రెడ్డి అని అన్నారు. కూకట్ పల్లి కె పి హెచ్ బి కాలనీ, 9వ ఫేస్ వద్ద వైయస్సార్ అభిమానులు సూర్య ఉదయం తెలుగు దినపత్రిక తెలంగాణ ఎడిటర్ భాష, శ్రీకాంత్ రెడ్డి, అరుణ రెడ్డి, లక్ష్మీరెడ్డి లు ఏర్పాటు చేసిన 77వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కరుమూరి వెంకటరెడ్డి, అఫీషియల్ స్పోక్స్ పర్సన్ కొండ రాజీవ్, కడప జిల్లా ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి, స్థానిక వైయస్సార్ అభిమానులతో కలిసి డాక్టర్ వైయస్సార్ చిత్రపటానికి పూలు మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జై వైయస్సార్ జై జై వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులకు సూర్య ఉదయం తెలంగాణ ఎడిటర్ భాష, హాస్టల్ అసోసియేషన్ సభ్యులు అరుణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు. వైయస్సార్ పేద ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత. వైయస్సార్ పేద ప్రజలకు సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారు 108, 104, ఆరోగ్యశ్రీ డ్వాక్రా రుణమాఫీ, రైతులకు ఉచిత విద్యుత్తు, రైతుల రుణమాఫీ, ఫీజు రియంబర్స్మెంట్ ఇలా చెప్పుకుంటూ పోతే మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అనడంలో అతిశయోక్తి లేదన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన అన్నారు. అనంతరం కెపిహెచ్బి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, బాలాజీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ లు పాల్గొని వైయస్సార్ కు నివాళులర్పించారు. అనంతరం బండి మధుసూదన్ రెడ్డి శివారెడ్డి, ఉపేందర్ రెడ్డి, జీఎల్ఎన్ రెడ్డి లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రా అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ చేశారు. ఈ జయంతి వేడుకల్లో వైయస్సార్ అభిమానులు గాలి రెడ్డి, తులసి రెడ్డి, సాయినాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, ఆది రెడ్డి, రమణ రెడ్డి, కొండల్ రావు, స్థానిక విలేకరులు శ్యాంసుందర్, క్రాంతికుమార్, సోమిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సునీల్ కుమార్, చందు, కాలనీ వాసులు, వైయస్సార్ అభిమానులు, వైయస్ జగన్ అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# కాప్రాలో అక్రమ వైన్ తయారీ గుట్టురట్టు

## 377.7 లీటర్ల నకిలీ ఫ్రూట్ వైన్ స్వాధీనం.. 502 బాటిళ్లు సీజ్
## ఏడు రకాల పండ్లతో అక్రమ తయారీ.. ఒక్కో బాటిల్ రూ.300కు విక్రయం
## 65 ఏళ్ల నిందితుడు ఆంథోనీ పీటర్ అరెస్ట్





**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ (డీటీఎఫ్) అధికారులు నిర్వహించిన మెరుపు దాడుల్లో కాప్రా పరిధిలో అక్రమంగా ఫ్రూట్ వైన్ తయారు చేసి విక్రయిస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాత్రి నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో భారీ మొత్తంలో అక్రమంగా తయారు చేసిన వైన్‌ను స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్ట్ చేశారు.

అధికారుల వివరాల ప్రకారం, నిందితుడు ఆంథోనీ పీటర్ (65), నేరేడ్‌మెట్ నివాసి, కాప్రా పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా వివిధ రకాల పండ్లతో వైన్ తయారు చేసి ఒక్కో బాటిల్‌ను రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు గుర్తించారు.దాడుల్లో మొత్తం 377.7 లీటర్ల అక్రమ వైన్, 502 బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వైన్‌ను ద్రాక్ష, అనాసపండు, జామ, ముసంబి, సపోటా, అరటి, తమలపాకు వంటి ఏడు రకాల పదార్థాలతో కిణ్వ ప్రక్రియ ద్వారా తయారు చేసినట్లు అధికారులు వెల్లడించారు.స్వాధీనం చేసుకున్న వైన్‌తో పాటు తయారీకి ఉపయోగించిన సామగ్రిని పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం కాప్రా ఎక్సైజ్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం లేదా వైన్ తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ప్రజలు అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# భూభారతి రీ-సర్వే పారదర్శకంగా జరగాలి

## రైతులకు భూభారతి చట్టంతో ఎన్నో ప్రయోజనాలు
## భూభారతి సభ్యుడు భూమి సునీల్ కుమార్



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్:–** భూభారతి చట్టం అమలుతో రైతులకు అద్భుత ప్రయోజనాలు కలుగనున్నాయని,మెదక్ జిల్లాలో రీ–సర్వే ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని భూభారతి సభ్యుడు భూమి సునీల్ కుమార్ అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ నగేష్, డీఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ సమక్షంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు,డిప్యూటీ తహసీల్దార్లు,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు భూభారతి చట్టంపై ఆయన సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రైతులకు పారదర్శక సేవలు అందించడమే భూభారతి లక్ష్యమన్నారు.రీ–సర్వే సమయంలో రైతులు తమ భూములను స్వయంగా చూపించి హద్దురాళ్లు ఏర్పాటు చేసుకుంటే భవిష్యత్తులో భూ తగాదాలు తలెత్తకుండా నివారించవచ్చని తెలిపారు.ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞానంతో ప్రతి భూమి సరిహద్దులను కచ్చితంగా గుర్తించి డిజిటల్ మ్యాపింగ్ చేస్తున్నామని చెప్పారు. పేర్లలో పొరపాట్లు, విస్తీర్ణం తేడాలు, భూ వివాదాలను పరిష్కరించి భూమి రికార్డులను భూభారతి పోర్టల్‌లో పారదర్శకంగా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు.భూభారతి చట్టం ప్రయోజనాలు, రీ–సర్వే ప్రాముఖ్యతపై రెవెన్యూ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని, పక్కా ప్రణాళికతో జిల్లాలో రీ–సర్వే ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని సునీల్ కుమార్ సూచించారు.

# బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన మోకిల కార్యకర్తలు..



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** బీఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామానికి చెందిన యువకులు, సీనియర్ మహిళా నాయకురాలు డి. ధనలక్ష్మి లకు ఎమ్మెల్యే సబిత రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబిత మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందని విశ్వసించి పలువురు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు నాయక్, సీనియర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, లింగం ముదిరాజ్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లా కుకునూర్పల్లి మండల ఎమ్మార్వో సుజాత సస్పెండ్..

## 448ఎకరాల అసైన్డ్ భూముల హక్కుల బదిలీల ఆరోపణలు...
## కొంతమంది అధికార పార్టీ నాయకుల తో చేతులు కలిపిన సుజాత..
## భారీగా మండలంలో భూ అక్రమ మొటిషన్స్, రిజిస్ట్రేషన్ లు..
## ఎమ్మార్వో చేసినా భూ అక్రమ మ్యుటేషన్, రిజిస్ట్రేషన్లు రద్దు అయ్యేనా???
## రాయవరం లో కబ్జా దారులనుకాదని అక్రమార్కులకు మ్యూటిషన్, రిజిస్ట్రేషన్.
## పహానీలు కూడా ఇవ్వకుండా ఎమ్మార్వో హుకుం,
## సిసిఎల్ లో కానారని దస్తావేజులు..

**గజ్వేల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్పల్లి మండలం రాయవరం గ్రామంలో భూమిని అక్రంగా రిజిస్ట్రేషన్ చేశారని ఎమ్మార్వోతో రాయవరం సర్పంచ్, మాజీ సర్పంచ్, యువకులు,గ్రామస్తులు పెద్దా ఎత్తున గతం లో అక్రమ సాధబైనమా ద్వారా దాదాపు 8 ఎనిమిది ఎకరాలకు పైగా మొటిషన్, రిజిస్ట్రేషన్ చేసిందనే విషయం లో మండల ఎమ్మార్వో సుజాత తో వాగ్వాదానికి దిగారు. రాయవరం గ్రామస్థులు గత ఏళ్ల తరబడి సాగు, కబ్జా ఉన్నా భూములను కుకునూరుపల్లి ఎమ్మార్వో ఏలాంటి విచారణ లేకుండా మ్యుటేషన్ చేసినందుకు మండల కార్యాలయంలో ఎమ్మార్వో సుజాతతో రాయవరం గ్రామస్తులు ఆవేదనతో గోడు వెళ్లబోసుకున్నా కనికరం లేకుండా మీ ఇష్టం వచ్చింది చేసుకో అని ఎమ్మార్వో సుజాత అధికార బలం తో అన్యాయానికి ఒడిగట్టింది అని ఇదివరకు అంధ్రజ్యోతి దిన పత్రిక లో కూడా ప్రచురణ జరిగింది.వివరాల ప్రకారం.. రాయవరం గ్రామంలోని తోట పేరేడు,121, 122, 131, 132 ,సర్వే నంబర్లలో మరియు తిమ్మాపూర్ రోడ్డు కుడి వైపు 159,160,161,162, సర్వే నెంబర్ కొన్ని బై, సర్వే నెంబర్ లలో గల సుమారు మూడు ఎకరాల భూమి గత సంవత్సరాలుగా పలువురు కబ్జాకి ఉంటూ అంతేకాకుండా అట్టి స్థలం గ్రామపంచాయతీకి ఉపయోగిస్తున్నారు. 6 నెలల క్రితం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు



వెంకటేష్, మరియు బక్కొల్ల బిక్షవతి (చరణ్)మరికొందరు కలిసి అదే గ్రామానికి చెందిన పలువురిపై భూమిని రిజిస్ట్రేషన్ చేయించారని, విషయం తెలుసుకున్న గ్రామస్థులు వారిని గ్రామపంచాయతీ వద్దకు పిలిపించి నిలదీయడంతో గ్రామపంచాయతీకి భూమిని బదలాయిస్తానని ఒప్పుకున్నారు. వారీతో ఒప్పందం కూడా రాసుకున్నారు. ఆ భూమిని అమ్మడానికి గాని కొనడానికి గాని వీలుకాకుండా నిషేధిత జాబితాలో చేర్చాలని గ్రామ సర్పంచ్, గ్రామస్థులు ఫిబ్రవరి నెలలో ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం అదే భూమి వేరే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి రిజిస్ట్రేషన్ అయిందని తెలుసుకున్న గ్రామస్థులు గతం లో

**ఎమ్మార్వోతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు.**

ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి నిషేదిత జాబితాలో చేర్చమని ఇచ్చిన భూమి ఎలా రిజిస్ట్రేషన్ అవుతుందని ఎమ్మార్వోతో వాగ్వాదానికి దిగారు. డబ్బులు తీసుకొని రిజిస్ట్రేషన్ చేశారని వివాదంలో ఉన్న భూమిని విచారణ, పంచనామా చేయకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి పలువురు మధ్యవర్తులు వచ్చి గ్రామస్థులను సముదాయించి శుక్రవారం గ్రామానికి ఎమ్మార్వో విచారణకు వస్తారని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. అధికార పార్టీకి చెందిన కొందరి నాయకులతో చేతుల కలిపి, డబ్బులు తీసుకొని ఎమ్మార్వో అక్రమాలకు పాల్పడుతున్నదని భూ రిజిస్ట్రేషన్పై విచారణ చేపట్టి రద్దు చేయాలని గ్రామస్తులు అప్పుడు డిమాండ్ చేశారు. కానీ పాపం ఎన్ని రోజులు అని, ప్రయచిత్తం కుకునూర్పల్లి మండల ఎమ్మార్వో సుజాత కు జరిగింది అని గ్రామస్తులు , మండల ప్రజలు అభిప్రాయపడ్డారు.

# మాజీ ఎన్నికల కమిషనర్ లింగుడో ను కలిసిన శంకర్ పల్లి తహసిల్దార్.....



**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్ లో నివాసముంటున్న భారత మాజీ ఎన్నికల కమిషనర్ లింగుడోకు బుధవారం శంకర్ పల్లి తహసిల్దార్ సర్ ద్రోపత్రాలను అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ప్రక్రియ మండలంలోని అన్ని గ్రామాలలో, మున్సిపల్ పరిధిలోని ప్రాంతాలలో చురుకుగా కొనసాగుతున్నదని తెలిపారు. ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వెంకటాపురం గ్రామంలోలో SIR ఫామ్ లు నింపిన బిఆర్ ఎస్ నాయకులు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో నీ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశం తో గత 5 రోజులు గా కౌంటర్ ఏర్పాటు చేసుకొని ప్రతి ఒక్కరి ంఆతీ ఫామ్స్ లు నింపడం జరుగుతుంది గ్రామంలో నీ కోడండ్లు గా వచ్చిన వారికి కూడా ఇబాంది కాకుండా వేరే జిల్లా వేరే మండలం లో 2002 ఓటర్ లిస్టు సైతం తీసి వారి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్కరి ఫారం ఓపికతో నింపడం జరుగుతుంది కావున వారికి గ్రామస్తులు అందరూ కూడా సంతోషిస్తూ వారికి కృతజ్ఞతలు తెలుపడం జరిగినది ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# టెండర్ నిబంధనలు తప్పనిసరి నిబంధనలు ఉల్లంఘిస్తే బ్లాక్‌లిస్ట్

## గురుకులాలకు నాణ్యమైన సరఫరానే చేయాలి అదనపు కలెక్టర్ నగేష్




**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలకు టెండర్లలో పేర్కొన్న ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్ సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. కలెక్టరేట్‌లో టెండర్ల కమిటీ ఆధ్వర్యంలో కూరగాయలు, కోడిగుడ్లు, చికెన్ సరఫరాకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన సరఫరాదారులు, ఏజెన్సీలను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ..గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సేవాభావంతో నాణ్యమైన ఆహార పదార్థాలనే సరఫరా చేయాలన్నారు. టెండర్ నిబంధనలను ఉల్లంఘించిన ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్‌లిస్టులో చేర్చుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన డివిజన్ అధ్యక్షులకు శుభాకాంక్షలు వెలువ



**కూకట్ పల్లి, జూలై 08 (వాస్తవ తెలంగాణ )** కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కావేటి నాగార్జున, మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా తూమ్ సంతోష్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పాత్రికేయులు దాదే వెంకట్, పంతం వెంకటేష్, ఆర్కే రాజు, కుల్ల రాజు మూసాపేట్ లోని వారి కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బాధ్యతను నాకు అప్పగించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసానికి నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన ప్రతి నాయకుడు, కార్యకర్త, మిత్రుడు, శ్రేయోభిలాషి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమమే రాజకీయ ప్రయాణానికి మార్గదర్శకాలు అని అన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీకి మరింత చేరువ చేయడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. వారి పై విశ్వాసం ఉంచి గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల సేవలో, కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# రాంపల్లి 6240కుటుంబాల కు మౌలిక వసతుల లేమి..

-ముఖ్యంగా పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా పాఠశాలలు.. వాటి లో వసతులు..
-అసాంఘిక కార్యకలపాల పరిస్థితి...
-పలు సమస్యల పరిష్కారానికి అధికారులకు,నాయకులకు విజ్ఞప్తి...





TELANGANA STATE HOUSING CORPORATION LIMITED
MEDCHAL MALKAJGIRI DISTRICT

From:
Sri. Mikkilineni Manu Choudary I.A.S.,
District Collector & Magistrate,
Medchal Malkajgiri District

To,
The Station House Officer,
Pocharam IT Corridor,
Malkajgiri Commissionerate.

Lr. No. 22/2BHK- Rampally/2026 Dated, 01. 06.2026.

Sir,

Sub: TGHCL- Medchal Malkajgiri District- Rampally Village - Allotted one (01) Shutter baring 109 to the Pocharam IT Corridor Police for maintaining Out Post at 2BHK dignity housing Rampally Colony- Regarding.

Ref: 1. Station House Officer, Pocharam IT Corridor, Dated, 20.03.2025.
2. Beneficiaries of Rampally 2BHK Dignity Housing Colony, Dated, 25.08.2025.

& & &

I invite immediate attention to the reference cited, wherein the Station House Officer, Pocharam IT Corridor has addressed a letter to the Commissioner GHMC Hyderabad, stating that the Pocharam IT Corridor Police station was bifurcated from Ghatkesar Police Station and functioning at ward office, Yamnampet Village, Ghatkesar Mandal from 01.06.2023. During the bifurcation, 2BHK dignity houses at Rampally Village, Keesara Mandal was allotted to the Pocharam IT Corridor PS. The 2BHK dignity houses containing (6240) Flats with approximately 18000 members living in those houses who are of different religions, castes, creed. From the date of allotment of houses to the public, multiple cases are registered and causing threat to the peace and tranquility. Since the maintaining the Law and order, peace and harmony are the main motto, the availability of the police at round the clock is necessary.

Further it was submitted that 2BHK dignity houses, Rampally village multiple cases are registered which are causing breach of safety and peace to public and Law and order and requested for allotment of (2) Shutters to the Pocharam IT Corridor Police for monitoring Out Post at 2BHK Dignity Houses.

In this regard, a shop bearing number 109 was allotted in exclusive Shopping complex in 2BHK dignity houses, Rampally, for maintaining Out Post at 2BHK dignity houses, Rampally to maintain law and order.

Yours faithfully

District Collector,
Medchal Malkajgiri District

Copy Submitted to the MD TGHCL, Hyderabad for kind information.

**ఘాట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘాట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ రాంపల్లి లోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో 6,240 కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సౌకర్యాలు, భద్రత మరియు పరిపాలనా సమస్యలపై దృష్టి సారించవలసిందిగా విజ్ఞప్తి. రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో సుమారు 6,240 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లు అందించినప్పటికీ, అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ క్రింది విధంగా సమస్యలను వివరించారు.

**ప్రధాన సమస్యలు:**

1. గత సంవత్సరం ప్రారంభమైన ప్రభుత్వ పాఠశాల ఈ సంవత్సరం ఇంకా ప్రారంభం కాలేదు. దీంతో కాలనీలోని పిల్లల విద్యకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.
2. కాలనీలో ఆసుపత్రి భవనం ఉన్నప్పటికీ, అవసరమైన వైద్య సిబ్బంది మరియు సేవలు అందుబాటులో లేక ప్రజలకు సరైన వైద్య సహాయం లభించడం లేదు.
3. అంగన్‌వాడీ కేంద్రం మంజూరు అయినప్పటికీ, కేంద్రం ఉన్నా సిబ్బంది లేక చిన్నారులకు మరియు మహిళలకు అవసరమైన సేవలు అందడం లేదు.
4. పోలీస్ అవుట్‌పోస్ట్ మంజూరు అయినప్పటికీ, సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో భద్రతా సమస్యలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి దీపాలు సరిగా పనిచేయకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు బయటకు వెళ్లడానికి భయపడే పరిస్థితి ఏర్పడింది.
5. రాత్రి సమయాల్లో అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి బ్యాచ్‌ల ఇబ్బందులు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల కుటుంబాలు భద్రతపై భయపడుతూ కాలనీ విడిచి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోంది.
6. ఈ కాలనీలో ఎక్కువ మంది రోజువారీ కూలీలు జీవనం సాగిస్తున్నారు. సరైన సౌకర్యాలు మరియు భద్రత లేక వారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
7. కాలనీలో 52 బ్లాక్‌లుగా సొసైటీ ఏర్పాటు అయినప్పటికీ, కొంతమంది బాధ్యత వహించాల్సిన వ్యక్తులు తమ అధికారిక బాధ్యతలను సక్రమంగా నిర్వహించకుండా, కుటుంబ సభ్యులు లేదా ఇతర వ్యక్తుల ద్వారా వ్యవహారాలు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు రాజకీయ ప్రభావంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
8. మెయింటెనెన్స్ నిధుల విషయంలో పారదర్శకత లోపిస్తోంది. కొన్ని బ్లాక్‌లలో సేకరించిన మెయింటెనెన్స్ మొత్తాలు సొసైటీ అధికారిక బ్యాంక్ ఖాతాలో జమ కాకుండా వ్యక్తిగత ఖాతాల్లో నిర్వహిస్తున్న పరిస్థితులు ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. కొంతమంది సభ్యులు క్రమంగా మెయింటెనెన్స్ చెల్లిస్తున్నప్పటికీ, మరికొంత మంది చెల్లించడం లేదు.
9. సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, ఫిర్యాదు చేసిన వారిపైనే తిరిగి కేసులు నమోదు చేస్తున్నారనే ఆందోళన ప్రజల్లో ఉంది. అని రాంపల్లి డబుల్ బెడ్ రూం వాసులు ఆందోళన చెందుతూ.. పలు సమస్యల పరిష్కారానికి పలువురు అధికారులకు,నాయకులకు మొర పెట్టుకుంటున్నామని తెలిపారు.



# కీసర ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో కనీస సౌకర్యాలు సున్నా..

## కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు తుడుం శ్రీనివాస్



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా: కీసర గ్రామంలోని ఎస్సీ మాదిగ శ్మశాన వాటికలో నెలకొన్న ప్రాథమిక సౌకర్యాల కొరతపై ఈరోజు ఉదయం కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్, కీసర శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ ప్రధాన కార్యదర్శి కుంటోళ్ళ సత్యనారాయణ, ఎర్ర సాయిలు శ్మశాన వాటికను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా సంబంధిత అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. శ్మశాన వాటికలో స్నానపు గదులు, నీటి సంపులు అసంపూర్తిగా ఉండటంతో పాటు, మహిళలకు ప్రత్యేక స్నాన సౌకర్యాలు లేకపోవడం వల్ల అంత్యక్రియల సమయంలో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పచ్చదనం కోసం మొక్కల పెంపకం చేపట్టకపోవడంతో శ్మశాన వాటిక నిర్లక్ష్యానికి గురైనట్లు కనిపిస్తోందన్నారు. అలాగే కాంపౌండ్ వాల్ ఎత్తు పెంచడం, విరిగిపోయిన గేట్ల మరమ్మతులు, శుద్ధి టాయిలెట్ల నిర్మాణం, అంత్యక్రియలకు వచ్చే కుటుంబ సభ్యుల కోసం వెయిటింగ్ రూమ్ లేదా షెడ్ ఏర్పాటు వంటి ప్రాథమిక సౌకర్యాలు అత్యవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం నిలిచిపోయిన అసంపూర్తి పనులను అధికారులు వెంటనే పర్యవేక్షించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సామూహిక నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# వీఐపీ దర్శనాలకు టీటీడీ బ్రేక్

జులై, సెప్టెంబర్‌లో శ్రీవారి దర్శనాల్లో మార్పులు

అధికారికంగా ప్రకటించిన టీటీడీ

జులై నెల నుంచి సెప్టంబర్ 30వ తేదీ వరకు వివిధ పర్వదినాలు, ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాల రద్దు చేశారు.. ఈ వివరాలను టీటీడీ ప్రకటించింది

బ్రేక్ దర్శనాలు రద్దైన తేదీలు

జూలై 14న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.
జూలై 17న ఆణివార ఆస్థానం.
జూలై 19న శ్రీ ఆండవన్ ఆశ్రమ స్వామీజీకి పెద్ద మర్యాద.
జూలై 29న జీయర్ స్వాముల చాతుర్మాస సంకల్పం.
ఆగస్టు 22న పవిత్రోత్సవాలకు అంకురార్పణ.
ఆగస్టు 24న పవిత్రోత్సవాల రెండో రోజు సందర్భంగా పవిత్రాల సమర్పణ.
సెప్టంబర్ 8న శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.
సెప్టంబర్ 14న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ.
సెప్టంబర్ 15 నుండి 23వ తేది వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు.

పై తేదీలకు సంబంధించి ముందు రోజు తిరుమలలో ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు తమ తిరుమల యాత్రకు ప్రణాళిక రూపొందించుకోవాల్సిందిగా టిటిడి అధికారులు సూచించారు.





# బతికున్నారనే.. ఆశల్లేవిక!

విషాదంగా ముగిసిన బోటు బోల్తా ఘటన

ఆరుగురు మత్స్యకారులు మృతి

అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

నాలుగు రోజుల పాటు కొనసాగిన సెర్చ్ ఆపరేషన్

ప్రాణాలతో బయటపడిన ఒకరి సమాచారంతో నిర్ధారణకు వచ్చిన ప్రభుత్వం

మృతుల కుటుంబాలకు ₹10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేత

కుటుంబ సభ్యుల ఆశలు ఆవిరి..

మత్స్యకార గ్రామాల్లో విషాద ఛాయలు

## చిన్న అందించిన సమాచారంతో..

ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్న అనే మత్స్యకారుడిని ఆదివారం 'ఎంవీ యూనివర్స్ వెల్తీ' అనే వాణిజ్య నౌక సిబ్బంది రక్షించారు. సోమవారం అతడిని ఐఎన్ఎస్ డేగాకు తరలించి, కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చేర్పించారు. తన కళ్లెదుటే ఈ నెల 4న మధ్యాహ్నం 3:30 గంటలకు బోటు మునిగిపోయిందని, తాను దాదాపు 18 గంటల పాటు ఈదుతూ సముద్రంలోనే ఉన్నానని చిన్న వైద్యులకు తెలిపాడు. ఆదివారం ఉదయం 9 గంటలకు నౌక సిబ్బంది తనను గుర్తించి కాపాడారని వివరించాడు. అతనిచ్చిన సమాచారంతోనే మిగిలిన ఆరుగురు మరణించి ఉంటారని అధికారులు నిర్ధారణకు వచ్చారు.

విశాఖపట్నం తీరంలో సముద్రంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల ఆచూకీ నాలుగు రోజుల తర్వాత కూడా లభించలేదు. దీంతో వారు ప్రాణాలతో లేరని అధికారులు నిర్ధారించారు. వారిని కాపాడేందుకు ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్ సంయుక్తంగా చేపట్టిన గాలింపు చర్యలను నిన్న అర్ధరాత్రితో నిలిపివేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ₹10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన ఏడుగురు మత్స్యకారులు ఈ నెల 1న విశాఖ హార్బర్ నుంచి వేటకు బయలుదేరారు. 4న తిరిగి వస్తుండగా, బోటులో సాంకేతిక లోపం తలెత్తి సముద్రంలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, మిగిలిన ఆరుగురు గల్లంతయ్యారు. కోస్ట్ గార్డ్‌కు చెందిన రెండు నౌకలు, రెండు హెలికాప్టర్లతో నాలుగు రోజుల పాటు విస్తృతంగా గాలించినా ఫలితం లేకపోయింది. 72 గంటలకు పైగా గడిచినా ఆచూకీ లభించకపోవడంతో, వారు మరణించినట్లు భావిస్తున్నామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## విషాదంలో మత్స్యకార కుటుంబాలు..

ఈ ఘటనతో మత్స్యకారుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. మంత్రులు కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, అధికారులు బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 5 లక్షలు, మత్స్యశాఖ నుంచి రూ. 5 లక్షలు కలిపి మొత్తం రూ. 10 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. మత్స్యకారుల కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతమని మంత్రి అచ్చెన్నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.




తెలంగాణ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరంతో పాటు పలు ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోటర్లతో వదలడంలేదని మండిపడ్డారు. ఈ క్రమంలో ప్రాజెక్టుల వివాదంపై మరోసారి బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ భవన్‌లో బుధవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. దీనిలో కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

# రేవంత్, ఉత్తమ్‌ను.. ఉరితీసినా తప్పులేదు

## కాళేశ్వరం వివాదంపై హరీష్ రావు సెన్సేషనల్ కామెంట్స్

- నదుల్లో నీళ్లున్నా ఎందుకు ఎత్తిపోయడం లేదు
- రేవంత్, ఉత్తమ్‌ది క్రిమినల్ నిర్లక్ష్యం
- దేవాదుల వద్ద అయినా మోటార్లు ఆన్ చేయొచ్చు
- ఎన్‌డీఎస్‌ఏ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు
- చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణ నీళ్లు
- తుమ్మిడిహట్టిహట్టి వివాదంలో మహారాష్ట్రను కలవలేదు
- 152 మీటర్లకు డాక్యుమెంట్ ఉంటే బయటపెట్టాలి
- లేకుంటే రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- కొడంగల్ లిఫ్ట్ అంచనాలు ఎందకు పెంచారు
- నీళ్లు, ప్రాజెక్టుల విషయంలో ఏకిపారేసిన హరీష్‌రావు

నదుల్లో పుష్కలంగా నీరు ప్రవహిస్తున్నా, మోటార్లను నడపకపోవడం సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ క్రిమినల్ నిర్లక్ష్యమని బీఆర్ఎస్ నేత హరీష్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నీటి పారుదల మంత్రిగా ఉత్తమ్, ముఖ్యమంత్రిగా రేవంత్ ఇద్దరూ పూర్తిగా విఫలమయ్యారని ఏకిపారేశారు. ఇద్దరినీ ఉరితీసిన తప్పులేదని మండిపడ్డారు. దేవాదుల వద్ద మోటార్లను ఎందుకు ఆన్ చేయడం లేదని? అక్కడ ఎన్‌డీఎస్‌ఏ గానీ, మరే ఇతర సంస్థల అభ్యంతరాలు లేవు కదా.. రేవంత్?.. అని ప్రశ్నించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో పలు విషయాలు వెల్లడించారు.

## చంద్రబాబు గురుదక్షిణగా తెలంగాణ నీళ్లు..

ఏపీ సీఎం చంద్రబాబుకు గురుదక్షిణగా తెలంగాణకు వినియోగించాల్సిన నీటిని ఆంధ్రప్రదేశ్‌కు వదులుతున్నారని సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా అన్నీ మాజీ సీఎం కేసీఆర్ చేసి పెట్టినా, రేవంత్ రెడ్డికి పాలన చాతకావడంలేదని విమర్శించారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు నోబెల్ బహుమతి ఇవ్వొచ్చని మండిపడ్డారు. రేవంత్, నువ్వు నిన్న చెప్పిన ప్రతి అబద్ధానికీ, ప్రతి అక్షరానికీ నేను సమాధానం చెబుతానని ట్రబుల్ షూటర్ హరీష్ రావు సవాల్ విసిరారు. తుమ్మిడి హట్టి వివాదంలో ఒక్కసారైనా మీరు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కలవలేదని ప్రశ్నించారు. అంతే కాకుండా.. తుమ్మిడి హట్టి వద్ద 152 మీటర్లకు మహారాష్ట్ర ఒప్పుకున్నట్టు డాక్యుమెంట్ ఉంటే బయట పెట్టు రేవంత్.. నేను రాజీనామా చేస్తానని హరీష్‌రావు మండిపడ్డారు. ఒక వేళ డాక్యుమెంట్ లేకుంటే.. బయటకు వచ్చి తప్పయిందని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజం మాట్లాడితే తల పగులుతుందని శాపం ఉన్నట్టుందని సెటైర్లు వేశారు.

## కొడంగల్ లిఫ్ట్ అంచనా ఎందుకు పెరిగింది..

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం 16 టీఎంసీలు, 141 టీఎంసీల కాళేశ్వరం నిలువు సామర్థ్యం ఉందన్నారు. కొడంగల్ నారాయణపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ₹1450 కోట్ల జీవో, ₹4300 కోట్లుకు ఎందుకు పెరిగిందో చెప్తావా అంటూ మండిపడ్డారు. నీ ఇంటి పేరు ఎనుమల రేవంత్ రెడ్డి కాదు అబద్ధాలు రేవంత్ రెడ్డి అని పెట్టుకో అంటూ ఏకీపారేశారు. రేపు మూసీకీ వచ్చే నీళ్లు కాళేశ్వరం నీళ్లేనని, కాలం మంచిగా లేదని మెడిగడ్డ నుంచి నీళ్లు తీసుకొని రావాలన్నారు. కాంగ్రెస్ హయాంలో సుంకేశాల కూలిపోవడం, పెద్దవాగు కొట్టుకోపోయిందని, వట్టెం పంప్ హౌస్ మునిగిపోయిందని గుర్తు చేశారు. మీరు బాంబులు పెట్టి చెక్ డ్యామ్‌లను పేల్చేశారని, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలిపోయి ఎనిమిది మంది చనిపోతే వారి శవాలను కూడా తీసుకురాలేని దౌర్భాగ్యస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వముందని తీవ్ర స్థాయిలో హరీష్ రావు విమర్శించారు



# చీరలో మెరిసిన లేడీ సూపర్ స్టార్

**నెమలి రంగులో నయన్ మాయాజాలం**

సౌత్ ఇండస్ట్రీ లేడీ సూపర్ స్టార్ నయనతార గ్లామర్ పరంగానే కాకుండా తన క్లాసీ స్టైల్‌తోనూ ఎల్లప్పుడూ ట్రెండ్ సెట్ చేస్తూనే ఉంటారు. తాజాగా ఈ సీనియర్ బ్యూటీ తన అధికారిక ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసిన కొన్ని అద్భుతమైన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. నెమలి రంగు శారీ కట్టుకుని.. సాంప్రదాయకమైన లుక్‌లో నయనతార మెరిసిపోతున్న తీరుకు అటు అభిమానులు, ఇటు సినిమా సెలబ్రిటీలు సైతం ఫిదా అయిపోతున్నారు. చీర కట్టులో నయనతార దేవతలా ఉంటుందని ఈ తాజా చిత్రాలు మరోసారి నిరూపించాయి. ఈ పోస్ట్‌కు ఇండస్ట్రీ నుండి వస్తున్న స్పందన చూస్తే నయన్ క్రేజ్ ఏంటో అర్థమవుతుంది. ప్రముఖ నటి అదితి రావు హైదరి హార్ట్ ఎమోజీలతో తన అభిమానాన్ని చాటుకోగా.. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ కుమార్తె ఖతీజా రెహమాన్ కూడా ఫైర్, హార్ట్ ఎమోజీలతో నయనతార రాయల్ లుక్‌ను తెగ మెచ్చుకున్నారు. సెలబ్రిటీల కామెంట్లతో ఈ పోస్ట్ మరింత వైరల్‌గా మారింది.



# అమ్మతనం... అందమైన వరం

**యూనిక్ లుక్‌లో సోనమ్ కపూర్**



బాలీవుడ్‌లో కథానాయికగా అడుగుపెట్టిన రోజుల్లోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటి సోనమ్ కపూర్. సినిమా రంగంలోనే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలోనూ `కపూర్ ఫ్యాషనిస్టా`గా హృదయాలను గెలుచుకున్నారు. ఆ రోజుల్లో ర్యాంప్ పై విభిన్నమైన, యూనిక్ లుక్స్‌తో ప్రేక్షకులను, ఫ్యాషన్ ప్రియులను కట్టిపడేసేవారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచారు. వివాహం తర్వాత.. ఒక బిడ్డకు తల్లి అయినా సోనమ్ కపూర్ తన గ్లామర్, ఫ్యాషన్ సెన్స్ విషయంలో ఎక్కడా తగ్గడం లేదు. ఇప్పటికీ ఫ్యాషన్ అండ్ స్టైల్ పరంగా మెరుపులు మెరిపిస్తూనే ఉన్నారు. కేవలం నటిగానే కాకుండా, తన భర్తతో కలిసి ఎంటర్‌ప్రెన్యూర్‌గా కూడా ఎదుగుతున్నారు. లండన్ నుంచి ఇండియాకు తమ బిజినెస్‌ను విస్తరించిన సోనమ్, సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను కూడా ఎంతో యాక్టివ్‌గా ప్రమోట్ చేస్తున్నారు. మమ్మీగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. వ్యాపార రంగంలోనూ దూసుకుపోతున్నారు. ఇటీవల సోనమ్ కపూర్ తన సోదరి, ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుమార్తె అయిన అన్షు లా కపూర్ పెళ్లి వేడుకలో సందడి చేశారు. ఈ వివాహ వేడుకలో సోనమ్ ధరించిన ప్రత్యేకమైన దుస్తులు, లుక్ అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. డిజైనర్ అనామికా ఖన్నా ప్రత్యేకంగా రూపొందించిన పర్పుల్ కేప్ అవుట్‌ఫిట్‌లో సోనమ్ మెరిసిపోయారు. ఈ కేప్‌పై ఎంబ్రాయిడరీ వర్క్ చేయడానికి ఏకంగా 6 నెలల సమయం పట్టిందని సోనమ్ స్వయంగా వెల్లడించారు.

# సీత క్లాసీ టచ్

**నిండైన చీరలో అదుర్స్**



తెలుగు ప్రేక్షకుల గుండెల్లో 'సీతామహాలక్ష్మి'గా సుస్థిర స్థానం సంపాదించుకున్న బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. నటనతోనే కాకుండా తన అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్, ట్రెడిషనల్ , గ్లామరస్ ఫొటోషూట్‌లతో ఆమె నిత్యం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. ప్రకృతి ఒడిలో, కూల్ లొకేషన్స్‌లో ఆమె తీయించుకునే నేచురల్ ఫొటోలు ఎప్పుడూ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుంటాయి. తాజాగా రాజకుమారిలా మెరిసిపోతున్న ఆమె లేటెస్ట్ ట్రెడిషనల్ లుక్ వైరల్ అవుతుంది. ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో మృణాల్ ఠాకూర్ లుక్ ఎంతో ఎలిగెంట్‌గా, ఒక ప్రిన్సెస్ లాగా ఉంది. ఆమె ఎంతో అద్భుతమైన డిజైన్, ఇంట్రికేట్ డీటైలింగ్ ఉన్న క్రీమ్ అండ్ గోల్డ్ ఎంబ్రాయిడరీ లెహంగాను ధరించారు. ఇక ఈ ఫొటోలో ఆమె ఎంతో హుందాగా ఇచ్చిన పోజ్, ఆమె పదునైన ఫీచర్స్ మరియు గ్లోయింగ్ స్కిన్‌ను మరింత అందంగా ఎలివేట్ చేసింది. దీనికి జత చేసిన సాంప్రదాయ హెవీ జ్యువెలరీ ఈ అవుట్‌ఫిట్‌కు పర్‌ఫెక్ట్ రాయల్ టచ్ ఇచ్చింది. మృణాల్‌కు ఈ బ్యూటిఫుల్ ప్రిన్సెస్ లుక్‌ను అందించడంలో స్టైలిస్ట్ అంజలి మరియు స్నేహల్ తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ అర్పితా మెహతా ఈ సరికొత్త రాయల్ అవుట్‌ఫిట్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఇక సాంప్రదాయ దుస్తుల్లో కూడా ఇంత క్లాసీగా, మోడ్రన్‌గా ఎలా కనిపించవచ్చో మృణాల్ ఈ ఫొటోషూట్‌తో మరోసారి నిరూపించారు.



# కాబోయే అమ్మ.. క్యూట్ కపుల్ డాన్స్

**భర్తతో కలసి మాస్ స్టెప్స్**

టాలీవుడ్ లో చేసింది తక్కువ సినిమాలే అయినా తన అందం, అభినయంతో ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్న ముద్దుగుమ్మ రెబా మోనికా జాన్. ప్రస్తుతం ఈ చిన్నది గర్భవతిగా ఉంటూ త్వరలోనే తన మొదటి బిడ్డకు జన్మనివ్వబోతోంది. ప్రెగ్నెన్సీ చివరి రోజుల్లో కూడా తనలో అస్సలు ఎనర్జీ తగ్గలేదని నిరూపిస్తూ, బేబీ బంప్‌తో భర్తతో కలిసి ఆమె చేసిన ఒక క్రేజీ డాన్స్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే రెబా మోనికా జాన్, తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో భర్త జోమోన్ జోసెఫ్ తో కలిసి స్టెప్పులేస్తున్న ఒక డాన్స్ రీల్‌ను పోస్ట్ చేసింది. మాకు 'కూల్ పేరెంట్స్' అనే ట్యాగ్ వస్తుందని ఆశిస్తున్నాం. ఇక డెలివరీ టైం దగ్గర పడుతుండటంతో మా ఇంటికి రాబోయే కొత్త అతిథిని ఆహ్వానించడానికి సిద్ధమవుతున్నాం అంటూ ఈ వీడియోకు క్యాప్షన్ ఇచ్చింది. బిడ్డ రాబోతున్న ఈ చివరి వారాల్లో తన భర్తతో కలిసి హ్యాపీగా గడుపుతూ ఇలాంటి మెమొరబుల్ వీడియోలను షేర్ చేస్తోంది. ప్రెగ్నెన్సీలోనూ ఆమె చూపించిన ఈ ఎనర్జీ నెటిజన్లను ఎంతగానో ఆశ్చర్యపరుస్తోంది.



# ట్రెడిషనల్ టచ్‌లో ట్రెండీ శృతి

- చూపులతో శృతి కలుపుతూ
- రాయల్‌గా ఫోటో షూట్

మల్టీటాలెంటెడ్ స్టార్ శృతి హాసన్ తన సరికొత్త ఫొటోషూట్‌తో నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. ట్రెడిషనల్ వేర్‌లో రాయల్ లుక్‌ను తలపిస్తూ ఆమె దిగిన కొన్ని ప్రత్యేకమైన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ బ్యూటీ, ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా తన గ్లామరస్ అప్‌డేట్స్ ఇస్తూ ఫ్యాన్స్‌కు నిరంతరం టచ్‌లో ఉంటోంది.ఈ లేటెస్ట్ ఫొటోషూట్‌లో శృతి హాసన్ లుక్ ఎంతో రిచ్‌గా, క్లాసీగా ఉంది. ఆమె జిగేల్‌మనే జిలుగు వెలుగుల సేజ్ గ్రీన్ కలర్ సారీని ధరించారు. ఇక బాడీకి పర్‌ఫెక్ట్‌గా సెట్ అయిన ఈ శారీపై ఎంతో అద్భుతమైన డిజైన్స్, ఇంట్రికేట్ ప్యాటర్న్స్ ఉన్నాయి. ఇక దీనికి మ్యాచింగ్ బ్లౌజ్‌ను జత చేసి ఆమె ఇచ్చిన రాయల్ పోజ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ క్లాసిక్ శారీ స్టైలింగ్‌ను ప్రశ్వేత్ డిజైన్ చేయగా.. మీరా అటైర్ బ్లౌజ్ డిజైన్‌ను అందించారు. ఈ రాయల్ శారీ లుక్‌కు తోడు ఆమె పెట్టుకున్న జ్యువెలరీ సినిమాకు మెయిన్ హైలైట్‌లా నిలిచింది. తారాస్య సిల్వర్ జ్యువెలరీ అందించిన స్టేట్‌మెంట్ ఎమరాల్డ్ పచ్చల నగలు శృతి అందాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఇక దీనికి తోడు చాలా సింపుల్‌గా హెయిర్ స్టైల్, క్లాసీగా ఉన్న ఫ్లావలెస్ మేకప్ ఆమె ముఖ కవళికలను ఎంతో అందంగా ఎలివేట్ చేశాయి. ఇక ట్రెడిషనల్ అవుట్‌ఫిట్‌లో మోడ్రన్ టచ్ ఇస్తూ మెగ్లియో బ్రాండ్ కి సంబంధించిన ఫుట్‌వేర్‌ను ఆమె మ్యాచ్ చేశారు.

# గ్లామర్‌తో గిలిగింతలు

- ఈషా గుప్తా స్టన్నింగ్ లుక్
- ఫ్యాషన్ షో లో హల్ చల్

బాలీవుడ్ గ్లామరస్ బ్యూటీ ఈషా గుప్తా మరోసారి ఇంటర్నెట్ ను షేక్ చేస్తోంది. పారిస్ వేదికగా జరిగిన ఓ ప్రముఖ ఫ్యాషన్ ఈవెంట్ లో ఆమె ధరించిన దుస్తులు ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్ గా మారాయి. ఆఫ్ షోల్డర్ గౌనులో ఈషా గుప్తా అచ్చం దేవకన్యలా మెరిసిపోతోంది. డీప్ నెక్ లైన్ తో డిజైన్ చేసిన ఈ గౌనులో ఆమె తన గ్లామర్ తో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ముఖ్యంగా ఆ డ్రెస్ కింది భాగంలో ఉన్న వెండి రంగు ఎంబ్రాయిడరీ వర్క్ ఆమె లుక్ కు రాయల్ టచ్ ఇచ్చింది.ఈ లుక్‌లో ఈషా మేకప్, హెయిర్ స్టైల్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. పాతకాలపు హాలీవుడ్ హీరోయిన్ల తరహాలో హెయిర్ స్టైల్ తో ఆమె చాలా క్లాసీగా కనిపిస్తోంది. ముదురు ఎరుపు రంగు లిప్ స్టిక్ చెవులకు చిన్న డైమండ్ ఇయర్ రింగ్స్ ధరించి ఎంతో హుందాగా తయారైంది. నిల్చుని ఆమె ఇచ్చిన ఫోజులు, ఆ కిల్లర్ ఎక్స్ ప్రెషన్స్ కుర్రాళ్ళ గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి.

